ఈనాడు
తూర్పుగోదావరి

మంగళవారం అక్టోబరు 20, 2026 11

విశ్వరూపిణి.. వరప్రదాయిని

కొవ్వూరు పట్టణం: శ్రీచక్ర సహిత కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని మహిషాసురమర్దినిగా అలంకరించి పూజలు చేశారు. శ్రీపురుషోత్తమ రామ మందిరంలో త్రిశత చండీ, రుద్ర పారాయణ, చండీ యాగం నిర్వహించారు. ● ఆర్యవైశ్య కల్యాణ మండపంలో అమ్మవారిని శాకంబరిగా అలంకరించారు.

శాస్త్రోక్తంగా మహర్నవమి పూజలు

రాజమహేంద్రవరం దేవీచౌక్‌లో వైభవంగా దసరా పూజలు నిర్వహిస్తున్నారు. సోమవారం సాయంత్రం అమ్మవారికి అఖండ హారతి సమర్పించారు. మహిషాసురమర్దిని అవతారంలో అమ్మవారికి భక్తులతో సామూహిక పూజలు చేయించారు. వివిధ

దేవీచౌక్: ఆలయంలో భక్తులు

ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.

- న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం సాంస్కృతికం

పుర ఎన్నికలకు చకచకా అడుగులు

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ పాలకవర్గ ఎన్నికలకు సంబంధించి యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. విధివిధానాలపై ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. వార్డుల పునర్విభజన తర్వాత తాజాగా ఓటర్ల జాబితాకు మార్గదర్శకాలు విడుదలయ్యాయి. ఈ నెల 24 నాటికి డివిజన్ స్థాయిలో జాబితాను ప్రకటించాల్సి ఉంది. ఈ మేరకు యంత్రాంగానికి మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా దిశా నిర్దేశం చేశారు. ప్రతి డివిజన్‌కు అయిదుగురు ఉద్యోగులను జాబితా రూపకల్పనకు నియమించారు. వార్డు లెవెల్ అధికారి, మిడ్ లెవెల్ అధికారికి బాధ్యతలు అప్పగించారు. వీరి కింద పంచాయతీ సెక్రటరీ, అర్బన్‌లో వార్డు సెక్రటరీతోపాటు అదనంగా ఇద్దరు రెవెన్యూ అధికారులను నియమించారు.

జాబితా ఆధారంగా..

✦ వార్డు జాబితా ప్రకటన తర్వాత అభ్యంతరాలు స్వీకరిస్తారు. ✦ ఓటర్లు డివిజన్ల మార్పు, నివాసిత వివరాలు సరి చూసుకోవాల్సి ఉంటుంది. ✦ పూర్తిస్థాయి జాబితాపై ప్రభుత్వం ఆమోద ముద్ర వేస్తుంది. ✦ జాబితా ఆధారంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్లను వేరు చేస్తారు. ✦ మున్సిపల్ ఎన్నికలకు రిజర్వేషన్లను ఖరారు చేయనున్నారు. ✦ అవసరమైతే ఇంటింటా సర్వే చేస్తారు. ✦ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన వెంటనే రిజర్వేషన్లను ప్రకటిస్తారు. ✦ మేయర్ రిజర్వేషన్ కూడా ప్రకటించడంతో ఆయా పార్టీలు సన్నద్ధమవుతున్నాయి.

పరిషత్తు పోరుకు సమాయత్తం

జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు రేపటి నుంచి నామపత్రాల స్వీకరణ

- ప్రకటన: అక్టోబరు 21
- నామపత్రాల స్వీకరణ: 21 నుంచి 23 వరకు
- పరిశీలన: 24
- అప్పీళ్లకు అవకాశం: 25
- అప్పీళ్ల పరిష్కారం: 26
- ఉపసంహరణ, పోటీల్లో నిలిచే అభ్యర్థుల తుది జాబితా ప్రకటన: 27
- జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు పోలింగ్: నవంబరు 3
- ఓట్ల లెక్కింపు, ఫలితాలు: నవంబరు 5

ఈనాడు, రాజమహేంద్రవరం, వీఎల్‌పురం, న్యూస్‌టుడే : పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి జిల్లాలోని మూడు పురపాలక సంఘాల్లో నామినేషన్ల ప్రక్రియ ముగియగా... జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలు(జడ్పీటీసీ), మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల(ఎంపీటీసీ) స్థానాలకు అభ్యర్థుల నుంచి నామపత్రాల స్వీకరణ ప్రక్రియ ఈనెల *21* నుంచి ప్రారంభం కానుంది. ● జడ్పీటీసీ స్థానాలకు జడ్పీ కార్యాలయంలో, ఎంపీటీసీ స్థానాలకు మండల పరిషత్ కార్యాలయాల్లో ఈ నెల *23* వరకు అభ్యర్థుల నుంచి నామపత్రాలు స్వీకరిస్తారు. ● స్థానిక సంస్థల ఎన్నికల్లో *12,02,548* మంది తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు.

గామన్ వంతెన వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న ఎస్ఎస్‌టీ బృందం

● స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా తనిఖీలు ముమ్మరం చేశారు. ● పురపాలక సంఘాల్లో నామినేషన్ల ప్రక్రియ ముగిసి జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు నామపత్రాల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కానున్నందున రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఎన్నికల ప్రవర్తనా నియమావళి(కోడ్) ఉల్లంఘనలపై చర్యలకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.

ప్రత్యేక బృందాలు

జడ్పీ పీఠం జనరల్ మహిళకు...

● జడ్పీ పీఠాన్ని జనరల్ మహిళకు కేటాయించారు. జిల్లాలో 12 మండలాలకుగాను 11 స్థానాలు అతివలకే కేటాయించడం విశేషం.
● జనరల్‌కు కేటాయించిన స్థానాల్లోనూ మహిళలు బరిలో నిలిచి జడ్పీ పీఠంపై దృష్టి సారించే సూచనలు కనిపిస్తున్నాయి. ● జడ్పీటీసీలకు సంబంధించి ఎస్సీ, బీసీ వర్గాలకు చెరో అయిదు స్థానాలు, ఇతరులకు 11 స్థానాలు కేటాయించారు.

జడ్పీటీసీ స్థానాల రిజర్వేషన్లు

ఎస్సీ మహిళ : కోరుకొండ, కపిలేశ్వరపురం, తాళ్లపూడి, ఎస్సీ జనరల్: రాజమహేంద్రవరం గ్రామీణం, చాగల్లు బీసీ మహిళ : ఉండ్రాజవరం, గోకవరం, రాయవరం బీసీ జనరల్ : అనపర్తి, నల్లజర్ల, జనరల్ మహిళ : రాజానగరం, నిడదవోలు, రంగంపేట, బిక్కవోలు, గోపాలపురం, అన్‌రిజర్వ్‌డ్: కొవ్వూరు, కడియం, మండపేట, సీతానగరం, దేవరపల్లి, పెరవలి.

412 ఎంపీపీ స్థానాలకు పోటీ

జిల్లాలోని *21* మండలాల పరిధిలో *412* ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తున్నారు. *451* స్థానాలున్నప్పటికీ *10* పంచాయతీలు రాజమహేంద్రవరం నగరపాలక సంస్థలో విలీనమవడంతో *412*కు తగ్గాయి.

ఎంపీటీసీ స్థానాలకు ఇలా..

ఎస్టీ జనరల్ - *1*, ఎస్సీ (మహిళ, జనరల్) - *88*, బీసీ (మహిళ, జనరల్) - *113*, జనరల్ (మహిళ, జనరల్) - *210*

ఎంపీపీ కేటాయింపులు

ఎస్సీ మహిళ: కొవ్వూరు, దేవరపల్లి, నల్లజర్ల,ఎస్సీ జనరల్ : గోపాలపురం, నిడదవోలు, బీసీ మహిళ : మండపేట, రాజమహేంద్రవరం గ్రామీణం, చాగల్లు, బీసీ జనరల్ : బిక్కవోలు, కోరుకొండ, జనరల్ మహిళ: కడియం, సీతానగరం, అనపర్తి, పెరవలి, గోకవరం, అన్‌రిజర్వ్‌డ్ : రాయవరం, తాళ్లపూడి, కపిలేశ్వరపురం, రాజానగరం, ఉండ్రాజవరం, రంగంపేట

పోచవరం రేవు వద్ద పర్యాటకులు, బోట్లు

అలా.. పాపికొండలు చుట్టి వచ్చేద్దాం

వరరామచంద్రాపురం మండలంలోని పోచవరం రేవు సోమవారం పర్యాటకులతో సందడినెలకొంది. మొత్తం *10* బోట్లలో *700* మంది పర్యాటకులు పాపికొండల విహారానికి వెళ్లారు. పేరంటపల్లి శివాలయం, కొండవాగు, గోదావరి రేవు పర్యాటకులతో కళకళలాడాయి. కొండరెడ్ల వెదురు అల్లికలకు మంచి గిరాకీ పెరిగింది. రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్ సిబ్బంది తనిఖీల తర్వాత పర్యాటకానికి అనుమతించారు.

- న్యూస్‌టుడే, వరరామచంద్రాపురం

ప్రగతి కానరాని ప్రాంగణం

నిడదవోలు పట్టణంలో చాలా సమస్యలు దశాబ్దాలుగా పరిష్కారంకాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నికల సమయంలో పరిష్కారం చూపుతామని నాయకులు వాగ్దానాలు చేయడం తప్ప కార్యరూపం దాల్చడం లేదు. ఇక్కడ ఆర్టీసీ డిపోను నష్టాల పేరుతో గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మూసివేశారు. తరువాత తెదేపా ప్రభుత్వ హయాంలో పునరుద్ధరించారు. గత వైకాపా పాలనలో బస్టాండ్‌ను అభివృద్ధి చేయడానికి ఎలాంటి చర్యలు తీసుకోలేదు. **- న్యూస్‌టుడే, నిడదవోలు**

అన్నదాతకు అండగా నిలిచేందుకు విభిన్న కథనాల సమాహారం -12లో

జాబితాలో వీరు.. బరిలో ఎవరో

చైర్మన్లకు 42.. వార్డులకు 493 నామపత్రాలు

ఈనాడు, రాజమహేంద్రవరం: పురపాలక ఎన్నికలకు సంబంధించి కీలకమైన నామపత్రాల దాఖలు, పరిశీలన ప్రక్రియ సోమవారంతో ముగిసింది. మండపేటలో వార్డులకు తెదేపా తరఫున రెండు నామపత్రాలు తిరస్కరణకు గురయ్యాయి. అవి మినహా మిగతావన్నీ సక్రమంగా ఉండడంతో వాటిని ఎన్నికల అధికారులు పరిగణనలోకి తీసుకున్నారు. ఛైర్మన్‌లుగా పోటీ చేసేందుకు మొత్తం *42* నామపత్రాలు దాఖలయ్యాయి. వార్డులకు *495*కు గాను రెండు తిరస్కరణకు గురవడంతో *493* ఆమోదం పొందాయి.

✦ కొవ్వూరు *12*వ వార్డుకు తెదేపా నుంచి రెండు నామపత్రాలు వేయగా.. వైకాపా నుంచి ఎవరూ వేయలేదు. తెదేపా నుంచి సూరపనేని సూర్యభాస్కర రామ్మోహనరావు (చిన్ని)తోపాటు డమ్మీగా మరొకరు వేశారు. వీరిలో డమ్మీ అభ్యర్థి ఉపసంహరణకు సిద్ధంగా ఉండడంతో ఈ వార్డు ఏకగ్రీవం కానుంది.

✦ ఒక్కో పార్టీ నుంచి ఒకరికి మించి దాఖలైనచోట మిగతావారిని ఉపసంహరించుకునేలా చర్యలు ప్రారంభించారు. బెట్టు చేసినవారిని బుజ్జగిస్తున్నారు.

✦ కొవ్వూరు ఛైర్‌పర్సన్ బరిలో *13* మంది ఉండగా తెదేపా నుంచి ముగ్గురు (ఒకరే రెండు సెట్లు) వేయగా, వైకాపా నుంచి *7* సెట్లు (*5* గురు), స్వతంత్ర అభ్యర్థులుగా ముగ్గురు వేశారు. గంటా స్వాతికిరణ్ వైకాపా, ఇండిపెండెంట్ అభ్యర్థిగానూ జాబితాలో ఉన్నారు. *28* వార్డులకు తెదేపా తరఫున *64*, జనసేన నుంచి *12* వార్డులకు *16* మంది నామినేషన్లు వేశారు. *11*వ వార్డుకు భాజపా అభ్యర్థి మాత్రమే వేశారు. వైకాపా నుంచి ఒక్కవార్డు మినహా *27*కు *41* నామినేషన్లు పడ్డాయి. ✦ నిడదవోలులో ఛైర్మన్ అభ్యర్థులుగా *10* నామినేషన్లు దాఖలవగా.. జనసేన నుంచి రెండు (ఒకే అభ్యర్థి), వైకాపా నుంచి ఆరు నామపత్రాలు (ముగ్గురు), కాంగ్రెస్, స్వతంత్ర చెరొకటి దాఖలయ్యాయి. వార్డులకు *158* నామినేషన్లు పడ్డాయి.

✦ మండపేట ఛైర్మన్ అభ్యర్థికి తొమ్మిది దాఖలవగా.. తెదేపా నుంచి రెండు (భార్యాభర్తలు), వైకాపా మూడు, కాంగ్రెస్, ఇండిపెండెంట్, ఇతరులు ఒక్కోటి వేశారు. పట్టణంలో *36* వార్డులకు *142* నామినేషన్లు సరిగా ఉన్నాయి. వీటిలో తెదేపా *50*, జనసేన *21*, భాజపా *3*, వైకాపా *66*, ఇతరులు రెండు దాఖలు చేశారు. తెదేపా *11*, జనసేన *24* వార్డులకు వేయలేదు. భాజపా కేవలం *24*, *28* వార్డులకు మాత్రమే దాఖలు చేసింది.

బుజ్జగింపులు.. వేడుకోలు

పది రోజుల్లో 151 ప్రత్యేక సర్వీసులు

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: దసరా పండగ నేపథ్యంలో జిల్లాలోని నాలుగు డిపోల నుంచి పదిరోజుల్లో దూరప్రాంతాలకు *151* ప్రత్యేక సర్వీసులు తిప్పినట్లు ఆర్టీసీ జిల్లా ప్రజారవాణా అధికారి(డీపీటీవో) మనోహర్ తెలిపారు. పండగకు హైదరాబాద్ నుంచి వచ్చే ప్రయాణికుల కోసం ఈ నెల *9* నుంచి *18* వరకు రాజమహేంద్రవరం, గోకవరం, కొవ్వూరు, నిడదవోలు డిపోల నుంచి *22* ప్రత్యేక సర్వీసులు నడపగా, విజయవాడకు *112*, విశాఖపట్నంకు *17* చొప్పున ప్రత్యేక సర్వీసులు తిప్పినట్లు తెలిపారు. ఈ నెల *21* వరకు ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా దూరప్రాంత ప్రత్యేక సర్వీసులు నడుస్తాయన్నారు.



స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

నిడదవోలు మెయిన్ బ్రాంచి (01437), నిడదవోలు, తూర్పు గోదావరి జిల్లా

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ చట్టం, 2002 ప్రకారం బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖా పెట్టిన ఆస్తి ఇ-వేలం **"ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే"** మరియు **"ఏది ఉంటే అక్కడ అది"** మరియు **అక్కడ ఏది ఉంటే అది"** పద్ధతిపై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

1వ దరఖాస్తుదారు : శ్రీమతి బద్ది త్రివేణి భర్త: సయ్యద్‌వల్లీ బాబా, డి.నెం.2-5-37, మెహర్ బాబా ట్రస్ట్ దగ్గర, పూర్ణచంద్రరావు స్ట్రీట్, నిడదవోలు, తూర్పు గోదావరి జిల్లా-534301. **మరియొక చిరునామా: శ్రీమతి బద్ది త్రివేణి భర్త: సయ్యద్‌వల్లీ బాబా,** డి.నెం.3-2-10/2, పటిక ఫ్యాక్టరీ స్ట్రీట్, నిడదవోలు, తూర్పు గోదావరి జిల్లా-534301. **2వ దరఖాస్తుదారు : శ్రీ సయ్యద్‌వల్లీ బాబా తండ్రి: ఇస్మాయిల్,** డి.నెం.2-5-37, మెహర్ బాబా ట్రస్ట్ దగ్గర, పూర్ణచంద్రరావు స్ట్రీట్, నిడదవోలు, తూర్పు గోదావరి జిల్లా-534301. **మరియొక చిరునామా: శ్రీ సయ్యద్‌వల్లీ బాబా తండ్రి: ఇస్మాయిల్,** డి.నెం.3-2-10/2, పటిక ఫ్యాక్టరీ స్ట్రీట్, నిడదవోలు, తూర్పు గోదావరి జిల్లా-534301.

చెల్లించవలసిన బకాయి మొత్తం: హౌసింగ్ లోన్ ఖాతా నెం.35070722741కు బకాయి రూ.21,07,420.00 (అక్షరాల ఇరవై లక్షల ఏడు వేల నాలుగు వందల ఇరవై రూపాయలు మాత్రమే) మరియు **ఎస్‌బిఐ సురక్ష లోన్ ఖాతా నెం. 35070782495కు బకాయి రూ.1,46,986.00 (అక్షరాల ఒక లక్షా నలభై ఆరు వేల తొమ్మిది వందల ఎనభై ఆరు రూపాయలు మాత్రమే)** మరియు **హోమ్ టాప్ అప్ లోన్ ఖాతా నెం.36876458219కు బకాయి రూ.8,65,554.00 (అక్షరాల ఎనిమిది లక్షల అరవై ఐదు వేల ఐదు వందల యాభై నాలుగు రూపాయలు మాత్రమే)** మొత్తం కలిపి **తేది.01-01-2025** నాటికి **రూ.31,19,960/- (అక్షరాల ముప్పై ఒక లక్షల పంతొమ్మిది వేల తొమ్మిది వందల అరవై రూపాయలు మాత్రమే)** + అదనపు వడ్డీ మరియు యాదృచ్ఛిక ఖర్చులు, ఖర్చులు, ఛార్జీలు మొదలైనవి. డిమాండ్ నోటీసు జారీ చేసిన తరువాత తదుపరి చెల్లింపులు తగ్గించబడును.

బ్యాంకు వారికి తనఖా పెట్టబడిన స్థిరాస్తి వివరములు

నిడదవోలు యస్ఆర్ఓ నందలి తేది.15-07-2015 నాటి రిజిస్టర్డు అమ్మకం దస్తావేజు నెం.3447/2015 ప్రకారం శ్రీమతి బద్ది త్రివేణి భర్త: సయ్యద్‌వల్లీ బాబా & శ్రీ సయ్యద్‌వల్లీ బాబా తండ్రి: ఇస్మాయిల్ గారి పేరున గల ఆస్తి: పశ్చిమగోదావరి జిల్లా, ప్రస్తుతం తూర్పుగోదావరి, నిడదవోలు మండలం, నిడదవోలు సబ్-రిజిస్ట్రార్, నిడదవోలు మున్సిపల్ ఏరియా, నిడదవోలు టౌన్, ఆర్‌యస్.నెం. 345, సమీప డి.నెం. 3-3-6, కేటాయించిన డి.నెం.3-2-10/2, అసెస్‌మెంట్ నెం.1078007717 లోని 99 చ॥గ॥ల విస్తీర్ణం గల యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు :** 16 ½ అ॥ల రావి గౌరీ సామ్రాజ్యం గారి గోడ, **పడమర:** 16 ½ అ॥ల కందుకూరి వెంకటలక్ష్మి గారి ఇల్లు, **ఉత్తరం:** 6 అ॥ల మునిసిపల్ రోడ్డు, **దక్షిణం:** 6.00 అ॥ల అడ్డాల వెంకటరామయ్య గారి గోడ.
ఈ పైన పేర్కొన్న సరిహద్దుల మధ్య 99 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలములో ఆర్‌సిసి బిల్డింగ్, గ్రౌండ్ మరియు ఫస్ట్ ఫ్లోర్ ఇల్లు, డోర్లు మరియు ఆర్‌సిసి బిల్డింగ్ పైన డోరు ఫ్రేములు మరియు ఎలక్ట్రికల్ సర్వీస్ నెం.14348, 12893లతో ఉన్న ఎలక్ట్రికల్ ఫిట్టింగ్ ఫ్రెష్ వాటర్ ట్యాప్ అన్ని యాజిమెంటరీ హక్కులతో సహా.
తెలిసిన మేరకు ఎన్‌కంబరెన్స్‌లు : లేవు

ఎ) రిజర్వు ధర : రూ.25,74,000/- బి) ధరావత్తు : రూ.2,57,400/-
సి) బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేది : 04-11-2026
సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ల వరకు (అపరిమిత కాల పొడిగింపు 10 ని॥)

ఆస్తి తనిఖీ తేది: 03-11-2026 లోపు ఏదైనా పనిదినములలో, కార్యాలయ పనివేళలో ముందస్తు సమాచారం మరియు పరస్పరం అంగీకరించిన సమయం మరియు తేదీలలో
ఇ.ఎమ్.డి.తో ఆన్‌లైన్ బిడ్ సమర్పించుటకు ఆఖరు తేది.04-11-2026 సా॥ 4.00 గం॥ల లోపు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క వెబ్‌సైట్ : **www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices** లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇ.ఎం.డి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ మెస్సర్స్ **PSB Alliance** ఇ-వేలం పోర్టల్ : **https://baanknet.com/eauction-psb/bidder-registration & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.+ 91-8291220220, మెయిల్ ఐడి : support.baanknet@psballiance.com** ను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు, బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టాట్యుటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలుదారే భరించవలెను.
3) ఆసక్తి గల బిడ్డర్లు ఏదేని విచారణల కొరకు మరియు అమ్మకమునకు సంబంధించి తదుపరి వివరములకు **1) శ్రీ ఇస్లావతు లాలు, అధీకృత అధికారి, చీఫ్ మేనేజర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నిడదవోలు మెయిన్ బ్రాంచ్, నిడదవోలు, మొబైల్ : 99489 49553. 2) శ్రీ పెదగడ బాల సుబ్రహ్మణ్యం, మేనేజర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నిడదవోలు మెయిన్ బ్రాంచ్, నిడదవోలు, మొబైల్ : 99669 66969. 3) శ్రీ డి. వెంకటపతిరాజు, అసోసియేట్, మెసర్స్ సూర్యాన్స్ అసోసియేట్స్, బ్యాంక్ ఆమోదిత రిజల్యూషన్ ఏజెంట్, మొబైల్ : 93939 44595** వారిని కార్యాలయ పనివేళలో సంప్రదించవచ్చును.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6) అనుసరించి చట్టబద్ధమైన నోటీసు
ఈ నోటీసు ప్రకటన పై లోనులకు సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్‌ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) క్రింద పైన తెలిపిన తేదీన వేలం ద్వారా అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.

తేది : 14.10.2026, ప్రదేశం : నిడదవోలు **సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

వాహనాల ర్యాలీ కాదండోయ్

ఒకదాని వెనుక ఒకటి పద్ధతిగా ఉంచిన ఈ వాహనాలు చూసి ర్యాలీ తీస్తున్నారనుకుంటే పొరపాటే.. రాజమహేంద్రవరం నగరంలోని పుష్కరఘాట్ నుంచి కోటగుమ్మం ప్రాంతానికి వెళ్లే ప్రధాన రహదారిలో అనధికారికంగా నిలిపిన వాహనాలు ఇవి.. వీటి వల్ల ఎంతో వెడల్పు ఉన్న ఈ రహదారి చిన్న సందులా మారింది.. మరో వైపు ఆ ఇరుకు మార్గంలో మిగిలిన వాహనదారులు అతికష్టం మీద ప్రయాణాలు చేయాల్సిన పరిస్థితి.

- ఈనాడు, రాజమహేంద్రవరం

వైకాపా జమానా.. నిధులకు హైరానా

పూర్తిస్థాయిలో సమకూరని ఆర్థిక సంఘం నిధులు

ఈనాడు, రాజమహేంద్రవరం: స్థానిక సంస్థల్లో మౌలిక వసతులు కల్పించాలంటే ప్రజల నుంచి పన్నులు, ఇతర మార్గాల ద్వారా సమకూరే సాధారణ నిధులతో పాటు.. కేంద్రం విడుదల చేసే ఆర్థిక సంఘం నిధులు కీలకం. గత అయిదేళ్ల వైకాపా పాలనలో ఆర్థిక సంఘంతోపాటు, ఇతర నిధులను సక్రమంగా వినియోగించిన దాఖలాలు లేవు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం *16*వ ఆర్థిక సంఘం నిధులు పొందాలంటే పాలక వర్గాలుండాలనే ఉద్దేశంతోనే ఎన్నికలు నిర్వహిస్తోంది. పట్టణ స్థానిక సంస్థలకు గతంతో పోల్చితే రెట్టింపు నిధులు వస్తాయి. ప్రతి పురపాలక సంఘంలో సుమారు రూ.కోటి మేర ఆర్థిక సంఘం నిధులు రావాల్సి ఉంది.

జమకాక.. వెతలు తీరక

● కొవ్వూరు పట్టణంలో వైకాపా పాలనలో *15*వ ఆర్థిక సంఘం నిధులు సక్రమంగా విడుదలవ్వకపోవడంతో అభివృద్ధి పనులకు ఆటంకాలు ఏర్పడ్డాయి. *2020-21*లో ఒక విడతలో రూ.*1.78* కోట్లు, *2021-22*లో రెండు దఫాలుగా రూ.*3.10* కోట్లు, *2022-23*లో రూ.*1.38* కోట్లు విడుదలవ్వగా.. *2023-24*లో ఒక విడత మంజూరు కావాల్సిన సుమారు రూ.కోటి జమ కాలేదు.

● *2025*లో పీఎఫ్ఎంఎస్ ద్వారా రూ.*1.31* కోట్లు ఒకేసారి వచ్చాయి. అయితే గతంలో రావలసిన నిధులు తర్వాత మంజూరు అవుతాయని భావించినా విడుదల కాలేదు. నాలుగు ప్రాంతాల్లో రహదారులు నిర్మించాలని యోచించినా జరగలేదు. ఆ పనులను వేరే నిధులతో చేయించేందుకు ప్రతిపాదనలు చేశారు.



● కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పురపాలక సాధారణ నిధులు సుమారు రూ.*60* లక్షలతో ఎనిమిది రహదారులు నిర్మించాలని ప్రతిపాదించారు. హేమ్ (హైబ్రిడ్ ఎన్యూటీ మోడల్) పథకంలో రూ.*50* కోట్లు మంజూరయ్యాయి. వీటితో పలు అభివృద్ధి పనులు చేయాలని నిర్ణయించారు.

మా వాటాదారులకు, ఖాతాదారులకు మరియు శ్రేయోభిలాషులకు...
విజయదశమి శుభాకాంక్షలు
ESTD : 1999
మహారాజా బ్యాంక్
ది మహారాజా కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్.
రిజిస్టర్డు నెం. AMC/VSP/DCO/2004/758 - RBI Licence No.: UBD HYD AP 24P
■ భానుగుడి జం., కాకినాడ. సెల్: 9281105145/46/47.
■ కొత్తపేట, తుని. సెల్: 9281438434 / 35.
■ ద్రాక్షారామం రోడ్, రామచంద్రపురం,సెల్: 8317631079/89.
చిరు వ్యాపారులకు, చిన్న పరిశ్రమలకు, ఇంటి మరమ్మత్తుల కోసం,ఆస్తి / ఇంటి తణఖాపై ఋణములు మరియు ఓవర్‌డ్రాఫ్ట్ సదుపాయం పొందండి.

కాలపరిమితి	సాధారణ	సీనియర్ సిటిజన్ / యువ
181 రోజుల నుండి 1 సం॥ లోపు	6.25%	6.75%
1 సం॥ నుండి 3 సం॥ల లోపు	7.25%	7.75%
3 సం॥ నుండి 5 సం॥ల వరకు	7.50%	8.00%

* షరతులు వర్తిస్తాయి
యువ మరియు సీనియర్ సిటిజన్లకు 0.50% అధిక వడ్డీ ఇవ్వబడును.
బంగారు ఆభరణలపై 79* పైసలకే తక్షణ ఋణ సౌకర్యం.
H.O: 47-9-16, 3వ లైను, ద్వారకానగర్, విశాఖపట్నం-16.ఫోన్: 2505888, 2721733
అన్ని డిపాజిట్లపైన D.I.C.G.C (R.B.I అనుబంధ సంస్థ) 5లక్షల వరకు గ్యారంటీ కలదు.

మా కస్టమర్లకు, శ్రేయోభిలాషులకు విజయదశమి శుభాకాంక్షలు
JRB బ్యాంకర్స్ & జ్యూయలర్స్ రాజమండ్రి స్థాపితం 1940
వెండి, బంగారు నగల వ్యాపారం
★ మీ ఆర్డర్‌పై వస్తువులను సకాలంలో తయారు చేయించి ఇవ్వబడును.
మీ పాత బంగారం మార్చుకునే సదుపాయం కలదు
LIFE TIME WARRANTY - LIFE TIME EXCHANGE - LIFE TIME BUYBACK
జెట్టి రాంబాబు రాజమండ్రి

SVF
మా కస్టమర్ దేవుళ్ళకు విజయదశమి శుభాకాంక్షలు
శ్రీ వేంకటేశ్వర ఫైనాన్స్ గోల్డ్ లోన్స్
దేవిచౌక్, మెయిన్‌రోడ్, ప్రకాష్‌నగర్ & మోరంపూడి జంక్షన్, రాజమహేంద్రవరం